


శుక్రవారం 23 జనవరి 2026 పేజీలు : 10

## భారతదేశ కథానాయకుడు

# నేతాజీ



- బ్రిటిష్ వారి గుండెల్లో పేలిన అను బాంబు
- స్వాతంత్రం రావడానికి సాయిధ పోరాటమే కావాలన్నాడు
- ఇంగ్లీష్ కలెక్టర్ ఉద్యోగాన్ని బహిష్కరించాడు
- బానిస భావానికి లొంగని మహావీరుడు
- అఖిలభారత కాంగ్రెస్ నాయకత్వం వదిలేశాడు
- ఆజాద్ హింద్ సైన్యంతో ఇంగ్లీష్ వారితో యుద్ధం చేశాడు
- సుభాష్ చంద్రబోస్ పోరాటానికి భయపడి పారిపోయిన బ్రిటిష్
- నేడు ప్రతి భారతీని గుండెల్లో ఉండవలసిన దీరుడు
- ప్రపంచ నియంత ను  మెప్పించిన ఘనుడు

2

# మెదక్ ఖిల్లా పై గులాబీ జెండా ఎగురాలి

- కొండన్ సురేందర్ గౌడ్ రావడం సంతోషం
- ముఖ్యమంత్రివా లేక సైబర్ నేరగానివా?
- సిఎం డైవర్శన్ పాలిటిక్స్ చేస్తుండు
- బొగ్గు కుంబకోణంపై ప్రశ్నిస్తే  నోటీసులా
- మెదక్ లో కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి
- కాంగ్రెస్ చేసింది శూన్యం
- కాగితలపైనే జీవో లు నిధుల జాడేది..?
- సమన్వయంతో కృషి చేయండి
- టిక్కెటు రాని వాళ్ళు నిరాశ పడొద్దు
- మెదక్ సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు

2









# మూసీ ప్రక్షాళన.. క్రీడా వసతులు.. తెలంగాణకు టాటా గ్రూప్ అండ

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వం భారీగా పెట్టుబడులను రాబట్టింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం జరిపిన చర్చల ఫలితంగా రాష్ట్రంలో పలు కీలక ప్రాజెక్టులలో భాగస్వామి అయ్యేందుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. దావోస్‌లో ముఖ్యమంత్రి, టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో జరిపిన భేటీలో ఈ మేరకు కీలక ఒప్పందాలు కుదిరాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు'లో భాగస్వామి కావడానికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. రాజస్థాన్, మహారాష్ట్రలలో నీటి వనరుల పునరుద్ధరణలో తమకున్న అనుభవాన్ని ఈ ప్రాజెక్టుకు ఉపయోగిస్తామని చంద్రశేఖరన్ తెలిపారు. కేవలం నదిని శుభ్రపరచడమే కాకుండా, మూసీ పరీవాహక ప్రాంతాన్ని ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా మార్చడంలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు.దీంతో పాటు హైదరాబాద్‌లోని క్రీడా మైదానాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు టాటా గ్రూప్ చేయూత అందించనుంది. 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ' ఏర్పాటు, 2036 ఒలింపిక్స్‌ను లక్ష్యంగా చేసుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనలోనూ సహకరిస్తామని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. అలాగే భద్రాచలం, మేడారం, వేములవాడ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల వద్ద అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, రిసార్టులు నిర్మించేందుకు కూడా టాటా గ్రూప్ ఆసక్తి చూపింది. ఈ



ఒప్పందాలు రాష్ట్ర అభివృద్ధిలో మైలురాయిగా నిలుస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

# భారతదేశ కథానాయకుడు నేతాజీ

మొదటి పేజీ తరువాయి

భారతదేశ స్వతంత్ర పోరాటంలో ధన మాన ప్రాణ శరీరాలను అంకితం చేసిన ఎందరో వీరులు నేటి భారత చరిత్రకు భావితరాలకు వారి చరిత్ర ఏమి తెలియకుండా ఉండడం విచారకరం స్వాతంత్రం వచ్చిన తర్వాత బెంగాల్ కు వచ్చిన అప్పటి బ్రిటిష్ ప్రధానిని బెంగాల్ గవర్నర్ ఒక విషయము అడగగా అలా ఎందుకు స్వాతంత్రం తొందరగా ఇచ్చాడని ప్రశ్నించాడు దానికి గాంధీ నెహ్రూలు కానీ కాంగ్రెస్ కానీ కారణం కాదని సుభాష్ చంద్రబోస్ ఆజాద్ ఇందుపరుస్తూ తర్మిక రావడం కారణమని బహిరంగంగా తెలిపాడు  కొందరు కుయుక్తుల కారణం తో చరిత్రను పూర్తిగా వక్రీకరించిన ఘనత కొందరికి తెలుస్తుంది కుదిరంబోస్ భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ తమ ప్రాణాలను దేశం కోసం రుణపాయంగా అర్పించారు చంద్రశేఖర్ ఆజాద్ నా పేరుని స్వతంత్రంగా పెట్టుకుని బ్రిటీష్ గుండ్లకు బలి కానని ఆత్మహత్య తన బుల్లెట్ తో తానే కాల్చుకున్నాడు ఇలాంటి వీర గధలు కానీ అసలు చరిత్ర కానీ విద్యార్థులకు యువతకు భావితరాలకు తెలియకపోవడం శోచనీయం భారతదేశానికి బ్రిటిష్ వారు స్వాతంత్రం ఇవ్వడానికి అసలు కారణం ఇంతవరకు అందరూ అనుకున్నట్టు అహింసతో కాదు అసలు సత్యం బ్రిటిష్ గుండెల్లో ఫిరంగులు ఎక్కుపెట్టి ఆజాద్ హింద్ అనే సైన్యాన్ని ఏకం చేసి అండమాన్ నికోబార్ దీవులను జయించి అక్కడ జాతీయ జెండాను 1945 లోని భారతదేశానికి స్వాతంత్రం ప్రకటించిన తేజస్విని  మహావీరుడు సుభాష్ చంద్రబోస్ అతని చరిత్ర ఒక భారతదేశ సారాంశం ఆయన 1897 జనవరి 23న ఒడిస్సా లోని కటకలో జన్మించాడు తండ్రి జానకినాథ్ దత్ బోస్ తల్లి ప్రభా వతి దత్తు బోస్ అతిపెద్ద కుటుంబ సంతానంలో సుభాష్ చంద్రబోస్ చదువుతున్న పాఠశాలలో ఎక్కువమంది  వాళ్ళు ఉండి ఐరోపవర్ ఉండి ఎక్కువగా ఉండి భారతీయులను హీనంగా చూసేవారు ఇది బోసుకు నచ్చేది కాదు అప్పటినుండే వారిపై ఆయన మనసులో వారి అహంకారంపై వ్యతిరేకత ఏర్పడ్డది బ్రిటిష్ ఐఏఎస్ పాసై ఉద్యోగం పొందిన తర్వాత బ్రిటిష్ భూ సర్వేలలో భారతీయుల భూములు వశపరచుకోవడం పట్ల ఆయన తీవ్రంగా వ్యతిరేకించి పదవికి రాజీనామా చేసి అప్పుడే ఉద్వితమవుతున్న గాంధీజీ సత్యగ్రహ పోరాటంలో పాల్గొన్నాడు. కానీ అక్కడ జరుగుతున్నది బ్రిటిష్ వారికి అనుకూలంగా మాత్రమే అని ఆయన గ్రహించాడు మితవాద ప్రసంగాలను వ్యతిరేకిస్తూ బ్రిటిష్ వారిపై యుద్ధం ప్రకటించాలని వారిని జయించాలంటే వారితో సాయుధ పోరాటమే చేయాలని ఆయన ఆలోచన విధానాన్ని గ్రహించిన బ్రిటిష్ వారు అతని గృహనిర్బంధంలో ఉంచారు మరో శివాజీ లాగా అతడు మారువేషంలో గృహ నిర్బంధం నుంచి తప్పించుకొని జర్మనీ రష్యా జపాన్ అప్పుడే ప్రారంభమవుతున్న రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ వారికి సహాయ నిరాకారణంగా సహాయం చేయొద్దని ప్రకటించాడు. ముఖ్యంగా గాంధీ నేతాజీని అతని ఆలోచన విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ బ్రిటిష్ వారిపై అలాంటి మాటలు మాట్లాడొద్దని వారించాడు 1938 లో అతన్ని అఖిలభారత కాంగ్రెస్కు అధ్యక్షునిగా ఆమోదించారు వేదికలపై సుభాష్ చంద్రబోస్ వాడి వేడి మాటలతో బ్రిటీష్ వారిని దూషించడంతో అతని అధ్యక్ష పదవి నుంచి తీర్మానం చేసి తొలగించాడు 1939లో గాంధీ అభ్యర్థి పట్టాభి రామయ్య సుభాష్ చంద్ర బోస్ చేతిలో ఓట్ల మెజార్టీతో ఓడిపోయాడు అయినా కూడా గాంధీ పార్టీకి దూరం చేయడానికి అనేక కుట్టలు పన్నాడు ఇది గ్రహించిన సుభాష్ చంద్రబోస్ నుంచి నిష్కరించి ఫార్వర్డ్ బ్లాక్ స్థాపించాడు భారతదేశం నుంచి తరిమి వేయడానికి సాయి ద పోరాటమే ఆదరమని ప్రకటించి దేశం వదిలి సింగపూర్ జపాన్ జర్మనీ దేశాల్లో పర్యటించి హిట్లర్ను కలవడానికి వెళ్ళినప్పుడు హిట్లర్ తనవంతుగా తన డూపును పంపించగా హిట్లర్ ను పిలవాలని కోరాడు  అతని సమయస్ఫూర్తిని గ్రహించిన హిట్లర్ అతన్ని అభినందించాడు ఇతర దేశాల్లోని యువకులను భారతీయులను ఏకం చేసి ఆజాద్ హింద్ అనే సైన్యాన్ని టి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా యుద్ధం ప్రారంభించాడు విదేశాల్లో ప్రసంగిస్తూ మీరు మీ రక్తం నివ్వండి మీకు స్వతంత్రాన్ని తెస్తాను అని ఉద్ఘాటించాడు ఆజాద్ ఇందు హౌస్ దాటికి బ్రిటిష్ సైన్యం తోక ముడిచింది భారతదేశంలోని అండమాన్ నికోబార్ దీవులను వశపరచుకొని అక్కడ మొదటిసారిగా ఆవిష్కరించింది నేతాజీ జర్మనీ జపాన్ రెండో ప్రపంచ యుద్ధంలో ఓడిపోవడంతో ఆజాద్ హిందూ పౌష్  అందకపోవడంతో జపాన్ కు విమానంలో వెళ్తున్న నేతాజీ విమానం ప్రమాదానికి గురి అయింది దాన్ని ఆసరాగా చేసుకుని నేతాజీ చనిపోయాడని అందరూ భావించారు.కానీ చాలాకాలం కాశీలో భారతదేశం అనేక ప్రాంతాల్లో ఉన్నట్టు తనిపై అప్పటి బిజెపి ప్రభుత్వం కమిషన్ వేసి దర్యాప్తు చేయించింది మొత్తానికి భారతదేశానికి కథానాయకుడు యుద్ధ వీరుడు శివాజీగా సాయిధ పోరాటం అందరి గుండెల్లో ఉంటాడని చరిత తెలుపుతున్నది. రామాయంపేట పట్టణంలో మైభారత్ యువభారత్ సంస్థ సిద్దిపేట వారి తరపున  రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఫుట్బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ కోచ్ సత్యనారాయణ తెలిపారు.

# మెదక్ ఖిల్లా పై గులాబీ జెండా ఎగురాలి

మొదటి పేజీ తరువాయి

హామీలు అమలు చేయడం చేతకాకనే.. ప్రజల దృష్టి మళ్లించేందుకు నిన్న నాకు, నేడు కేటీఆర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిట్ నోటీసులు పంపిస్తున్నాడని నువ్వు ఎన్ని నోటీసులు పంపినా, ఎన్ని కేసులు పెట్టినా.. చివరి హామీ నెరవేరే వరకు నిన్ను వెంటాడుతూనే ఉంటాం.. వదిలిపెట్టే ప్రసక్తే లేదని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ గార్డెన్లో  జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ పారుక్ హుస్సేన్, మాజీ ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి, జిల్లా ఇన్చార్జ్ కంట తిరుపతి రెడ్డి లు హాజరు కాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ 40 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేస్తే.. మెదక్ ను జిల్లా చేసి, మెడికల్ కాలేజీ, రైలు, కలెక్టరేట్ తెచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో ఘణపురం ఎండిపోయిందా. పదేళ్లు నీళ్లు పారించినం.. నేడు కాంగ్రెస్ పుణ్యమా అని క్రాప్ హాలిడే వచ్చిందని ఆరోపించారు.కాంగ్రెస్ కు ఓటేయడం అంటే మన మెదక్ జిల్లాను మనమే రద్దు చేసుకోవడమని తెలిపారు. దశాబ్దాల మెదక్ జిల్లా కలను సాకారం చేసి, అభివృద్ధి పథంలో నడిపించింది కేసీఆర్ ఐతే.. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మెదక్ ను ఆగం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు  ఆరోపించారు.ఇందిరా గాంధీ హయాం నుంచి 40 ఏళ్లుగా మెదక్ జిల్లా గురించి కాంగ్రెస్ పార్టీ ఊరించింది తప్ప జిల్లాను చేయలేదు. కానీ కేసీఆర్  మాట ఇచ్చి, మెదక్ ను జిల్లాగా చేసి చూపించారు. ఒకప్పుడు వారానికి ఒకసారి మంచినీళ్లు వచ్చే మెదక్ లో



మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన మంజీరా జలాలు అందించాం.కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, 100 పడకల ఆసుపత్రి, మెడికల్ కాలేజీ, మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, మైనార్టీ స్కూల్స్, రైతు బజార్, గ్రంథాలయం, షాదీఖానా..ఇవన్నీ బీఆర్ఎస్ హయాంలోనే వచ్చాయని పేర్కొన్నారు. మెదక్ కు రైలు తెచ్చింది, పట్టణంలో నాలుగు లైన్ల రోడ్లు వేసింది, ఘనపురం కాలువలను ఆధునీకరిం చింది, హల్దీ వాగుపై చెక్ డ్యాములు కట్టింది కేసీఆర్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయింది. మెదక్ అభివృద్ధి కోసం చేసిన ఒక్క పనిని చూపించగలరా?కాంగ్రెస్ పాలన మెదక్ ను అధ్వాన్నంగా మార్చింది.  మైనార్టీలకు 4000 కోట్లు బడ్జెట్ పెడతామని మోసం చేశారు. ఇమామ్, మౌజంల కు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. ఘనపురం ప్రాజెక్టు కింద క్రాప్ హాలిడే ప్రకటించే దుస్థితి తీసుకొచ్చారు.కేసీఆర్ రైతుబంధు నిధులు నాట్లకు ఇస్తే.. రేవంత్ రెడ్డి కేవలం ఓట్ల కోసమే ఇస్తున్నారని విమర్శించారు. ట్రాఫిక్ చలాన్ల పేరుతో ప్రజలకు తెలియకుండానే బ్యాంక్ అకౌంట్ల నుండి డబ్బులు కట్ చేస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు.నువ్వు ముఖ్యమంత్రివా లేక సైబర్ నేరగానివా? అంటూ వ్యంగస్త్రాలు విసిరారు. కేసీఆర్ ప్రజల ఖాతాల్లో డబ్బులు వేస్తే, రేవంత్ రెడ్డి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు.అవ్వతాతలకు రూ. 50 వేల పెన్షన్ బకాయి పడ్డారు.ఆడబిడ్డలకు మహాలక్ష్మి పథకం కింద రూ. 62,500 బాకీ పడ్డారు. మొన్న ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చీరలు పంచుతుంటే మహాలక్ష్మి పైసలు ఎప్పుడు ఇస్తావ్ అని మహిళలు నిలదీశారు. మరో మంత్రి వివేక్ చెన్నూరులో పర్యటిస్తుంటే ఈ రోడ్ ఎట్లుంది? వీధి దీపాలు ఇవ్వమని ప్రజలు తిరగబడ్డారు. మధిరలో ఉప ముఖ్యమంత్రి భట్టి  మీద మహాలక్ష్మి డబ్బులు ఎప్పుడు ఇస్తారని మహిళలు తిరగబడ్డారు.హైదరాబాదులో తిరుగుతున్న పొన్నం ప్రభాకర్ ను నిలదీశారు..ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందు కు నాపై, కేటీఆర్ పై సిట్ (సిట్) నోటీసులు ఇస్తున్నారు. కేటీఆర్ ఒకవైపు గట్టిగా నిలదీస్తున్నారు మరోవైపు నేనూ నిలదీస్తున్న. సమాధానాలు లేక సిట్ నోటీసులు పంపిస్తుంది రేవంత్ రెడ్డిసర్కారు. ప్రశ్నిస్తున్నందుకు ప్రేమ లేఖలాగా సిట్ నోటీసులు పంపిస్తున్నాడు.. నువ్వు ఎన్ని నోటీసులు ఇచ్చినా బిడ్డ నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటాము. మహాలక్ష్మి ఇచ్చేదాకా. రైతు రుణమాఫీ అయ్యేదాకా, అవ్వాతాతలకు 4000 ఇచ్చేదాకా  తులం బంగారం ఇచ్చేదాకా అడుగుతూనే ఉంటామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజు రీఎంబర్స్మెంట్ డబ్బులు ఇచ్చేదాకా రేవంత్ రెడ్డి వెంటపడుతూనే ఉంటాం. నువ్వు ఎన్ని నోటీసులు ఇచ్చినా, నువ్వు ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా నిన్ను వదిలిపెట్టం. మెదక్ లో కాంగ్రెస్ కు ఓటు వేయడం అంటే మన జిల్లాను మనమే రద్దు చేసుకోవడం. మన కంటిని మనమే పొడుచుకున్నట్టు. రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాను రద్దు చేసే కుట్ర చేస్తున్నారు. మెదక్ జిల్లా జిల్లాగానే ఉండాలన్నా, అభివృద్ధి కొనసాగాలన్నా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ను చిత్తుగా ఓడించి రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కలిగించాలని  కార్యకర్తలను కోరారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు మల్లికార్జున గౌడ్ బట్టి జగపతి, నాయకులు జీవన్ రావు, గంగా నరేందర్,మాజీ కౌన్సిలర్ లు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, సంతోష్, నవీన్, గోదల కృష్ణ,చంద్ర శేఖర్ గౌడ్, జ్యోతి, చంద్ర కళ, సునీల్ తదితరులు ఉన్నారు.

## నిరుపేదల ఆకలి తీర్చడమే గుఱ్ఱపు మచ్చేందర్ సంకల్పం నిత్యం నిరుపేదలకు సేవలు

**నారాయణఖేడ్ జనవరి 23 (ప్రజా జ్యోతి)**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాతంలో జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదల కుటుంబాలకు ఆకలి తీర్చడమే గుఱ్ఱపు మచ్చేందర్ గొప్ప సంకల్పంతో నిత్యం నిరుపేదలకు సేవలు అందిస్తుఆదర్శనంగా నిలుస్తున్న నిరుపేదల ఆకలి తీర్చడమే గుఱ్ఱపు మచ్చేందర్ సంకల్పం నిత్యం నిరుపేదలకు సేవ చేస్తున్న జి యం ఆర్ ఫౌండేషన్ సేవలు ప్రజల హృదయాల్లో జీవన జ్యోతి లాగ వెలుగుతున్నాయి. కంగ్టి మండలం రామ్తీర్థ గ్రామానికి చెందిన బొడ్డి సురేఖ భర్త ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న టిఎంఆర్ జి ఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటు కున్నారు. బాధిత కుటుంబ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని జి యం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి నెలకు సరిపడే నిత్యావసర సరుకులను అందించి ఆదుకున్నారని గ్రామస్థులు అభినందనలు తెలిపారు. కష్టకాలంలో అండగా నిలవడం జి యం




ఆర్ ఫౌండేషన్ సేవా సంకల్పానికి నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి యం ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, అభి పవర్‌తో పాటు రామ్తీర్థ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అంబన్న,ఉమాకాంత్ రెడ్డి, రాజు,జ్ఞాను పటేల్, అంజి, శివాజీ,ఆకుల రవి,శ్రీనివాస్, సాయిలు,తుకారాం తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో పాత ఎంపీడీవో కార్యాలయం

**- కూలుతున్న పైకప్పు పెచ్చులు..**

**నర్సాపూర్, జనవరి 22 (ప్రజాజ్యోతి)**

నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని పాత ఎంపీడీవో కార్యాలయ భవనం రోజురోజు కూ శిథిలావస్థకు చేరుతోంది. సుమారు రెండున్నర దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం పగుళ్లు వచ్చి, ఏ క్షణాన కూలుతుందోనన్న భయాందోళనలు కలిగి స్తోంది. గురువారం ఈ భవన పైకప్పు పెచ్చులు ఒక్కసారిగా ఊడి కింద పడ్డాయి.

**పెరుగుతున్న మొక్కలు.. వీడుతున్న పటుత్వం**

దాదాపు 26 ఏళ్లకు పైగా చరిత్ర ఉన్న ఈ భవనాన్నీ పరామర్శించేవారు లేక అధ్వానం గా మారింది. ప్రహరీ గోడలు, పైకప్పు పగుళ్ల నుంచి మొక్కలు మొలవడంతో భవన



పటుత్వం పూర్తిగా దెబ్బతింది. భవనం ప్రమాదకరంగా మారడంతో అధికారులు ఇప్పటికీ పక్కనే ఉన్న నూతన భవనంలోకి తమ కార్యకలాపాలను సాగిస్తున్నారు. ప్రస్తుతం అధికారులు, సిబ్బంది నూతన భవనంలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ, వారు మరియు తదితర విధులు నిర్వహి స్తున్న వారి ద్విచక్ర వాహనాలను మాత్రం పాత కార్యాలయ వరండాలోనే పార్కింగ్ చేస్తున్నారు. గురువారం పెచ్చులు ఊడి



పడిన సమయంలో అక్కడ ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పినట్లయింది. వాహనాలు నిలిపి ఉంచిన అతి సమీపం లోనే పైకప్పు పెచ్చులు పెద్ద ఎత్తున రాలి పడ్డాయి. ప్రమాదకరంగా మారిన ఈ భవనం వైపు ఎవరూ వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, శిథిలమైన ఈ కార్యాలయం పై అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రాణ సంకటంగా ఆర్టీసీ ప్రయాణం.. పట్టు జారితే పాతాళమే!

**- ఫుట్‌బోర్డుపై వేలాడుతూ విద్యార్థుల ప్రయాణం**

**- నర్సాపూర్‌లో గురువారం కనిపించిన భీతి గొలిపే దృశ్యం**

**నర్సాపూర్, జనవరి 22 (ప్రజాజ్యోతి)**

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం రోజురోజుకూ ప్రాణాల మీదకు వస్తోంది. 'పట్టు జారితే ప్రమాదమే' అన్నట్లుగా ప్రయాణికులు, విద్యార్థులు బస్సు మెట్లపై వేలాడుతూ ప్రయాణిస్తున్న తీరు గురువారం నర్సాపూర్ లో కలకలం రేపింది. నర్సాపూర్ బస్టాండ్ నుండి జేబీఎస్ వైపు వెళ్లే బస్సులో ప్రయాణికుల రద్దీ పెరిగి, బస్సు లోపల కనీసం నిలబడే స్థలం లేకపోయినా.. కండక్టర్, డ్రైవర్లు బస్సును నడపడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రాణాల కంటే ప్రయాణమే ముందా.?**

ప్రస్తుతం విద్యా సంస్థల్లో పరీక్షలు జరుగు తుండటంతో విద్యార్థుల రద్దీ పెరిగింది. మరోవైపు ఉచిత బస్సు పథకం కారణంగా మహిళా ప్రయాణికుల సంఖ్య కూడా అధికమైంది. గురువారం సాయంత్రం బస్సు బయలుదేరుతున్న సమయంలో బస్సు లోపల నిలబడలేక, బయట ఫుట్‌బోర్డుపై విద్యార్థులు గాలిలో వేలాడుతూ ప్రయాణి ంచారు. ఏ మాత్రం పట్టు తప్పినా లేదా వాహనం ఒక్కసారిగా బ్రేక్ వేసినా పెను ప్రమాదం సంభవించేలా ఈ దృశ్యం కనిపించింది.


**అధికారులు స్పందించరా.?**

బస్సు అంచుల్లో వేలాడుతున్న విద్యార్థులను చూసి వాహనదారులు, స్థానికులు భయాం దోళనకు గురయ్యారు. ఒకవేళ ప్రమాదం జరిగి



ప్రాణనష్టం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.? రద్దీకి అనుగుణం గా అదనపు బస్సులు నడపాలని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడకుండా ఆర్టీసీ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## హజరత్ షాహిద్ అల్లా దర్గా ఉర్సు ఉత్సవాలు





**టేక్మాల్ (ప్రజాజ్యోతి) జనవరి22:**



మండల కేంద్రంలోనీ దర్గాలో శుక్రవారం సాయంత్రం ఉర్సు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు దర్గా పీఠాధిపతి సయ్యద్ షా అహ్మద్ నూరుల్లా హుసేని ఖాద్రి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుపు తున్నట్లు పేర్కొన్నారు. భగవం తునీ దృష్టిలో మానవులు అందరూ సమానులు అని చాటిచెప్పిన హజరత్ షాహిద్ అల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాల్లో ఈనెల 23వ తేదీన టేక్మాల్ దర్గా ఆశ్రమంలో జరుగుతాయి. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సంప్రదాయంగా జరుగుతాయన్నారు. టేక్మాల్ కేంద్రంలోని కింది వీధి నుంచి గంధం చాదర్‌ను ప్రత్యేక ప్రార్థనలతో ఊరేగింపుగా తీసుకువచ్చి దర్గాలో సమర్పిస్తారు. దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరి స్తారు. ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాల్లో పాల్గొని విజయ వంతం చేయాలని మెదక్ జిల్లా మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మజహర్ కోరారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలు...

**- హెల్మెట్ తప్పనిసరి ధరించాలి కారు నడిపేవారు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని అప్పుడే మన కుటుంబం సుభిక్షంగా ఉంటుందని పోలీసులు తెలిపారు.**

**- మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్**



**మనోహరాబాద్, జనవరి 22 ( ప్రజా జ్యోతి )**

మండలంలో కళ్ళకల్, ముప్పిరెడ్డిపల్లి, పారిశ్రామిక వాడలో రోడ్డు భద్రత వారోత్సవాలు మనోహరాబాద్ పోలీసులు నిర్వహిం చారు. ఎస్సై సుభాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి కారు నడిపే వాళ్ళు సీట్ బెల్ట్ తప్పనిసరి వహించాలని ప్రతి వాహనానికి ధ్రువపత్రాలు ఉండాలని పారిశ్రామిక వాడలో ప్రధాన కూడలి వద్ద పలువురికి గురువారం అవగాహన నిర్వహించారు. రాంగ్ రూటు వెళ్లొద్దు దూర ప్రయాణం చేసే ముందు హెల్మెట్ ధరించి బైక్ పై వెళ్ళాలి కారు నడిపే ముందు సీటు బెల్టు తప్పనిసరి దరిస్తే మన కుటుంబం సుభిక్షంగా ఉంటుందని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రోడ్ల రూల్స్ పాటించాలని ఆయన పలువురికి సూచించారు.

## ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్




**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి22**

మండల కేంద్రమైన కౌడిపల్లిలో గురువారం ఆధార్ నమోదు కేంద్రాన్ని తహసీల్దార్ కృష్ణ ప్రారంభించారు. తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న మండల మోడల్ (పాత) ఇందిరమ్మ ఇంటిని ఆధార్ నమోదు కేంద్రానికి అధికారులు కేటాయించారు. దీంతో తహసీల్దార్ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కేంద్రంతో మండల ప్రజల ఇబ్బందులు తొలగుతాయని చెప్పారు. ఆధార్ కార్డులో చేర్పులు, మార్పులు, బయోమెట్రిక్ అప్డేట్స్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జహీర్, ఆధార్ సెంటర్ నిర్వాహకులు సంధ్యగల్ల కృష్ణ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారులు కలదుకాండ్ల పై చర్యలు తీసుకోవాలి...

**– కూతురు రాజు గౌడ్**



**మనోహరాబాద్, జనవరి 22 ( ప్రజా జ్యోతి)**

మండలంలోని కల్లకల్ గ్రామంలో కళ్ళు దుకాణంలో ఆరు లైసెన్స్ ఉండగా 11 కళ్ళు దుకాణంలో నడుపుతున్నట్లు విలేకరుల సమావేశంలో గురువారం, కూతురు రాజు గౌడ్ తెలిపారు. పారిశ్రామికవాడలో వైన్ షాప్‌తో పాటు వెలిసి పరుశ్రామికలలో పనిచేసే కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహిళ కార్మికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ అధికారులతో పాటు టీజీఐ ఐ సి అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. లేనిపక్షంలో సంబంధిత పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని కూతురు రాజుగౌడ్ హెచ్చరించారు. కళ్ళు దుకాణలతో పాటు కాలాకల్ శివారులో ఉన్న పారిశ్రామిక వాడలో వైన్ షాప్ పై కూడా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

ఎక్సైజ్ సిఐ ముస్తఫా వివరణ :

కళ్ళకల్, గ్రామంలో కళ్ళు దుకాణాలపై చర్యలు చేపడతాం లైసెన్స్ ఉన్న వారికే అర్హత ఉంటుందని ఆయన అన్నారు. కళ్ళకల్ పారిశ్రామిక వాడ ప్రాంతంలో వైన్ షాప్ తో పాటు ఇల్లీగల్ దందా చేస్తున్న వారిపై కలు దుకాణమైన వాటితో పాటు టీజీఐఐసి వారికి నివేదిక పంపి వారిపై కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ సీఐ ముస్తఫా తెలిపారు.

# కాంగ్రెస్ బాకీ కార్డు ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**– ఎన్నికల ఇంచార్జీ దేవీప్రసాద్ డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం & ముఖ్య నాయకులు**

**జహీరాబాద్, జనవరి 22( ప్రజా జ్యోతి న్యూస్ )**

గడిచిన బీఆర్ఎస్ పాలన కాలంలో జహీరాబాద్ పట్టణంలో జరిగిన అభివృద్ధి మీ ముందే ఉందని, అభివృద్ధి అనేది ఒక రోజు జరిగేది కాదని, అది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో ప్రతి వార్డులో సగటున రూ.కోట్ల వరకు అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేశారు. అసాధ్యమైన హామీలు ఇచ్చి ప్రజలను మోస చేస్తూ కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందని విమర్శించారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్ముతారు అని రేవంత్ రెడ్డి బహిరంగంగానే చెప్పిన విషయం ప్రజలకు గుర్తుండాలన్నారు. అబద్ధా లకు అంబాసిడర్ గా రేవంత్ రెడ్డి మారారని తీవ్రంగా మండి పడ్డారు. రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అబద్ధపు హామీలతోనే ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ వెళ్తోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి నోటి దుర్భాష భరించలేనిదిగా మారిందని, నోటికి మొక్కాలి అన్న స్థాయికి వెళ్లిందన్నారు. ప్రతి ఇంటికి, ప్రతి గడపకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ' కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో 37 వార్డుల




బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. 26 నెలల్లో అభివృద్ధి లేకుండా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పై విమర్శలే. రేవంత్ మాటల వల్ల పిల్లలు చెడిపోతారని టీవీ చూడనివ్వని తల్లిదండ్రులు. అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తల సమన్వయంతో రానున్న ఎన్నికల్లో పట్టణంపై గులాబీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం,మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, ఆర్ సుభాష్, గడ్డం జనార్ధన్, మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల, అనుషమ్మ, వెంకట్, విశ్వేశ్వర్, బరూర్ దత్తాత్రి, వెంకట్ సాగర్, నసీర్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం మా ప్రధాన బాధ్యత

**– గ్రామంలో ఎమ్ఎన్ఆర్ ఆరోగ్య శిబిరం సందర్భంగా సర్పంచ్ రవిందర్**

**అందోలు, జనవరి22, (ప్రజాజ్యోతి):**

గ్రామ ప్రజల ఆరోగ్యమే తమ ప్రధాన బాధ్యత గా భావిస్తూ గ్రామంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటుకు కృషి చేసినట్లు సర్పంచ్ రవీందర్ తెలిపారు. అందోలు మండలం మన్సన్ పల్లి గ్రామంలో ఎమ్ఎన్ఆర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో గురువారం ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులకు పలు పరీక్షలతో పాటు అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. అనంతరం ఆరోగ్య శిబిరంలో సర్పంచ్ రవీందర్ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండడం కోసం గ్రామంలో మురుగునీటి నిర్వహణ, పచ్చదనం పరిశుభ్రతతో పాటు ఆరోగ్య శిబిరం నిర్వహించడం కోసం ఎమ్ఎన్ఆర్ హాస్పిటల్ యాజమాన్యం వారిని సంప్రదించగా వారు సుముఖత వ్యక్తం చేసి మన గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. పేద ప్రజలను, వృద్దులను



మహిళలను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినందుకు ఎమ్ఎన్ఆర్ హాస్పిటల్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ల సూచనలకు అనుగుణంగా గ్రామంలోని ప్రజలంతా వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పద్మనాభ రెడ్డి, మాజీ ఎంపిటిసి శిరీష మల్లేశం, మాజీ సర్పంచ్ సాయిలు, ఉప సర్పంచ్ పురుషోత్తం, వార్డ్ మెంబర్లు, గ్రామ యువకులు సంతోష్, హైదర్, ఎమ్ఎన్ఆర్ హాస్పిటల్ డాక్టర్ల బృందంతో పాటు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అందమైన చేతిరాతతో బంగారు భవిష్యత్తుకు బాట

**– వెల్దుర్తి పాఠశాలలో ప్రముఖ చేతిరాత నిపుణుడు ఎజాస్ అహ్మద్ ప్రత్యేక శిక్షణ**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 22**

అందమైన చేతిరాత అందరికీ సాధ్యమేనని ప్రముఖ చేతిరాత నిపుణుడు, సిద్ధిపేట వాస్తవ్యులు ఎజాస్ అహ్మద్ అన్నారు. గురువారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్దుర్తిలో విద్యార్థులకు అందమైన చేతిరాతపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజాస్ అహ్మద్ మాట్లాడుతూ, తలరాతను మార్చడం కష్టం కావచ్చు కానీ చేతిరాతను మార్చుకోవడం చాలా సులభం అని అన్నారు. చదవటం ఎంత ముఖ్యమో, తప్పులు లేకుండా అందంగా రాయడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. చేతిరాత మెరుగుపడితే విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, స్వీయ క్రమశిక్షణ అలవడుతుందని, నిర్మాణాత్మకంగా ఆలోచించే శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. సులభమైన పద్ధతుల ద్వారా విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఈ శిక్షణ ఎంతో దోహద పడుతుందని అన్నారు. తెలుగుతో పాటు హిందీ, ఆంగ్ల భాషలను కూడా అందమైన దస్తూరితో ఎలా రాయాలో విద్యార్థులకు ప్రాయోగికంగా వివరించారు. విద్యార్థి దశలోనే అందంగా రాయడం నేర్పించడం అత్యంత అవసరమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సాంబయ్య, మండల విద్యాధికారి శ్రీ సీతారాం, ఉపాధ్యాయులు వెంకట స్వామి, నవనిత, శ్రీనివాస్, నర్సింహా




రెడ్డి, పద్మజ, అర్చన, అమూల్య, ఖదీర్, సునీత, వాణిశ్రీ, శైలజ, విజయ్ మోహన్, రాధిక, వెంకటరెడ్డి, రేణుక, రాము, చార్లెస్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీమార్కండేశ్వర జయంతి

**జహీరాబాద్, జనవరి 21( ప్రజా జ్యోత న్యూస్ )**

బాలుడిగానే యముడిని జయించి, శివుని ఆశీస్సులతో చిరంజీవత్వాన్ని పొందిన సద్గుణ భక్త మార్కండేశ్వర జయంతి జహీరాబాద్ పట్టణంలో బుధవారం సాయంత్రం కన్నుల పండుగగా జరిగింది. పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీమార్కం దేశ్వర జయంతోత్సవ కార్యక్రమంలో మార్కండేశ్వర ప్రతిమను రథం పై ఆసీనులను చేసి భాజ భజంత్రీల మధ్య ఊరేగిస్తూ శోభాయాత్ర నిర్వహించారు. షోలాపూర్ జగదాంబ జీజావ్ ప్రతిష్టాన్ డోల్ తాషా పథక్ కు చెందిన 30 కళాకారుల బృందం భజంత్రీలు వాయిస్తూ ప్రదర్శించిన విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ శోభా యాత్ర మార్కండేశ్వర మందిరం నుండి ప్రారంభమై రాచన్నపేట్, హనుమాన్ మందిరం, ప్రధాన చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా భవాని మందిరం చేరుకొంది. అత్యంత వైభవంగా జరిగిన ఈ శోభాయాత్ర స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షులుగడ్డం జనార్దన్



నేత్రుత్వంలో కొనసాగగా పద్మశాలి కార్యవర్గం సహాయ సహకారాలు అందించింది. శోభయాత్రను తిలకించడానికి పద్మశాలీయులతో పాటు పట్టణానికి చెందిన ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 22**

వెల్దుర్తి మండలం ఎల్లపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి నూతన సర్పంచ్ పావని శిరీష ఆధ్వర్యంలో, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డితో కలిసి గురువారం ఘనంగా శంకు స్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి పనులకు పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేస్తూ,గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, కృష్ణ గౌడ్,



మల్లేశం, కృష్ణతో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాల రాముడి ప్రతిష్ట రోజున భగవద్గీత పుస్తకాల పంపిణీ





**- గీతతో మన రాత మారుతుంది**

**- 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సుజాత శివశంకర్**

**అందోలు, జనవరి22 (ప్రజాజ్యోతి):**

భగవద్గీత చదివితే మన రాత మారుతుందని పేటలో భగవద్గీత పుస్తకాల పంపిణీ సందర్భంగా బిజెపి పార్టీ 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సుజాత శివశంకర్ అన్నారు. అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ట జరిగిన రోజు సందర్భంగా అందోల్ – జోగిపేట మున్సి పాలిటీ పరిధిలోని 12వ వార్డులో భగవద్గీత పుస్తకాలను సుజాత శివశంకర్ లు గురువారం పంపిణీ చేశారు. సుజాత శివశంకర్ లు 12వ వార్డు లో కలియ తిరుగుతూ ఇంటింటికి వెళ్లి అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ భగవద్గీత పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సుజాత శివశంకర్ లు మాట్లాడుతూ.. 2024 జనవరి 22న అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరిగిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ వార్డు సభ్యులకు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేసామన్నారు. భగవద్గీత జీవన మార్గంగా పనిచేస్తుందని, జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతుందని అన్నారు. జీవిత చరమాంకంలో గీతను చదవాలనే ఆలోచన తప్పన్నారు. ప్రతీ ఒక్కరూ చిన్నప్పటినుండే గీతను చదవాలని, ప్రతిరోజూ చదవడంతో పాటు నలుగురిని చదివేలా ప్రోత్సహించాలని సూచించారు. గీతా పుస్తకాల పంపిణీ కార్యక్రమం లో జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ గోపన పల్లి శివశంకర్, పట్టణ బిజెపి సీనియర్ నాయకులు సుజిత్ కుమార్, పాపయ్యలతో పాటు హరీష్, ఊస సాయి, రాజశేఖర్, రాకేష్, సుమంత్, ఆదిత్య, సాయి, గనేష్, జోగినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్హేర్ ఎంపీడీవోగా హరి నందన్ రావు...



**కల్హేర్. 22. జనవరి ప్రజాజ్యోతి...**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ గతంలో పని చేసిన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు బదిలీపై వెళ్లడం వలన ఖాళీ ఉన్న స్థలాన్ని జిల్లా యంత్రాంగం నూతన ఎంపీడీవోగా హరి నందన్ రావు నియమించింది. స్థానిక పంచాయతీ సెక్రటరీలు స్థానిక సిబ్బందితో పరిచయ వేదిక చేసుకుని సమన్వయ విధానంతో అన్ని సమస్యలను సకాలంలో తీర్చగల సామర్థ్యం కేవలం సిబ్బంది ద్వారావస్తుందని అందరు కలిసి కట్టుగా కల్హే ర్ మండలానికి అభివృద్ధి. ప్రగతి పథంలో ఉండే బాధ్యత మనపై ఉందని తెలిపారు. నూతన పదవి బాధ్యతలు చేపట్టిన హరి నందన్ రావు గారికి మండల ప్రజల తరఫున శు భాభినందనలు తెలుపుతున్నారు.

## విద్యార్థులకు ఆటపాటలు. మనో వికాసం. శరీర వ్యాయామంతోనే. ఉల్లాసంగా ఉంటారు.

**- హెడ్మాస్టర్ సుధాకర్**



**కల్హేర్. 22. జనవరి ప్రజాజ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రం కల్హే ర్ లోని ప్రతి ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు ఆట పోటీలలో నిర్వహించడం జరుగుతుందని. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కల్హేర్ మండలం కృష్ణపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహి స్తున్నారు. హెచ్ఎం సుధాకర్ మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని నింపు తాయని తెలిపారు. గ్రామీణ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో నూ రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బీబీపేట్ గ్రామంలో ఉచిత శిబిరం.పాడి పశువుల పునరుత్పత్తికి తగు జాగ్రత్తలు పాటించాలి రైతులు.

**- పశు వైద్య అధికారి నేతాజీ**

**కల్హే ర్.22. జనవరి ప్రజా జ్యోతి**



సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్ర మైన కల్హేర్‌లోని బిబిపేట గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఉచిత పాడి పశువుల వైద్య శిబిరంలో డాక్టర్ పశువైద్య అధికారి నేతాజీ మాట్లాడుతూ పాడి పశువుల పునరుత్పత్తి విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి నేతాజీ సూచించారు. గురువారం బీబీపేట్‌లో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో పశు వుల్లో గర్భస్థ సమస్య లు, పోషణ పై రైతులకు అవగాహన కల్పించారు. దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయిలు, గోపాలమిత్ర సూపర్వైజర్ తుక్కారెడ్డి, ఎల్ఎస్ఏ సూర్య కాంత్ మరియు రైతులు తమ పాడి పశువులు గేదెలతో వచ్చి శిబిరంలో పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి 5 రోజుల జైలు శిక్ష

– 2000 జరిమానా విధించిన నర్సాపూర్ కోర్టు న్యాయమూర్తి

కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి22

కౌడిపల్లి పిఎస్ ఎస్సై అమరేందర్ రెడ్డి ఈనెల 20 వ తేదీన వాహన తనిఖీలు చేపడుతుండగా తాగి బైక్ నడుపుతూ పట్టు పడిన వ్యక్తిని గురువారం నర్సాపూర్ సెకండ్ క్లాసు న్యాయ మూర్తి ముందు ప్రవేశపెట్టగా నర్సాపూర్ కోర్ట్ సెకండ్ క్లాసు న్యాయమూర్తి 5 రోజుల జైలు శిక్ష మరియు 2000 జరిమానా విధించడం జరిగింది తదుపరి ఇట్టి వ్యక్తిని సంగారెడ్డిలోని కంది జైలుకు తరలించడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ నీ బొంద పెడతాం

– గులాబీ జెండా ఎగురేస్తాం

–మాజీ మున్సిపల్ చైర్మన్ కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్





మెదక్ టౌన్(ప్రజాజ్యోతి)జనవరి 22 :

మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నీ బొందపెట్టి మెదక్ ఖిల్లా పై బీఆర్ఎస్ (గులాబీ) జండా ఎగరడం కాయ మని మాజీ మున్సిపల్ చైర్మన్ కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ దిమా వ్యక్తం చేశారు. గురువారం నాడు మెదక్ సాయి బాలాజీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశం లో హరీష్ రావు సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. అనంతరం సురేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు ఎవరు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఎలాంటి కేసుల కైనా వెనుకాడేది లేదన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే. రెండు సంవత్సరాల లో బీఆర్ఎస్ అధికారం లోకి రావడం కాయమని జోష్యం చెప్పారు. అధికారంలోకి రాగానే మెదక్ రూపు రేకలే మారుస్తా మని గత రెండు సంవత్సరాలనుండి అధికార పార్టీ లో ఉన్న నాయకులు చేసింది ఏమిలేదనీ ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నేపధ్యంలో మెదక్ పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, గోదల జ్యోతి, కాంగ్రెస్ నాయకులు బోద్దుల సంతోష్, నవీన్, షఫీ, రాజశేకర్, శ్రీనివాస్లతో వందకు పైగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ చేరారు.

# బాల్య వివాహాలు అరికట్టాలి

అల్లాదుర్గం జనవరి 22 (ప్రజాజ్యోతి)



అల్లాదుర్గం.. బాల్య వివాహాలు అరికట్టడానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని గ్రామ సర్పంచ్ హరికృష్ణ, అంగన్వాడి సూపర్వైజర్ నాగమణిలు అన్నారు. మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో గురువారం (ఏఎల్ఎం ఎస్ సి) సమావేశంలో గ్రామ పిల్లల సంరక్షణ కమిటీ కమిటీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాల నివారణ, బాల కార్మికత్వం అరికట్టడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. పిల్లల శ్రేయస్సు కోసం గ్రామస్తులంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు భద్రంగా ఉండాలంటే సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు అందరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. అవసరమైన సందర్భాలలో ఆయా శాఖలతో సమ న్వయం చేసుకొని చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమం లో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు నర్సింలు, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు, మత పెద్దలు తదితరులున్నారు.

## సీఎం కప్ ప్రారంభించిన మాధవరెడ్డి హైమావతి ఆంజనేయులు

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 22:



మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో సీఎం కప్ రెండో ఎడిషన్ క్రీడోత్సవాలను గురువారం నాడు నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెద్దపట్లూరి మాధవరెడ్డి, గ్రామ సర్పంచ్ కుమ్మరి హైమావతి ఆంజనేయులు కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోమారం గ్రామంలో సీఎం కప్ క్రీడోత్సవాల నిర్వహణ గర్వకారణమని పేర్కొన్నారు. గెలుపు ఓటములు సహజమని,ప్రతి క్రీడాకారుడు గెలుపే లక్ష్యంగా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. క్రీడాకారులకు తమవంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని హామీ ఇచ్చారు.ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని మాధవరెడ్డి,సర్పంచ్ హైమావతి ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దపట్లూరి శ్రీధర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.సుధీర్ రెడ్డి, గోమారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్, వార్డు సభ్యులు కాముని విజయలక్ష్మి శ్రీనివాస్, నందనం సురేందర్,నాచారం నవనీత నాగరాజు, నీరుడు చంద్రయ్య పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని పెద్ద గొట్టిముక్కుల,చిన్నాపూర్,రెడ్యా తండా, బొజ్జ తండా, బిజిలిపూర్, సికింద్లాపూరు, లచ్చిరెడ్డిగూడెం, నవాబుపేట తదితర గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పిలుట్ల గ్రామ అభివృద్ధి పై మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి

– సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బుర్ర మురళి గౌడ్,

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 22:



మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామ పంచాయతీ యువ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బుర్ర మురళి గౌడ్ తన అనుచరులతో కలిసి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా పిల్లుట్ల గ్రామపంచాయతీ లో ఉన్న పలు సమస్యల ను సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. పిల్లుట్ల గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాల నే లక్ష్యంతో తాను సర్పంచ్‌గా గెలుపొందినట్లు పేర్కొంటూ, గ్రామ అభివృద్ధికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించాలని మంత్రి దామోదర రాజ నర్సింహకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ మురళి గౌడ్ చేసిన విజ్ఞప్తికి మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందిస్తూ, పిల్లుట్ల గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా త్వరలోనే పిల్లుట్ల గ్రామాన్ని పర్యటిస్తానని తెలిపారు. చిన్న వయసు లోనే సర్పంచ్‌గా గెలుపొందిన మురళి గౌడ్‌ను మంత్రి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,శాశ్వత మంచినీటి సదుపాయం తదితర మౌలిక వసతుల సమస్యలు ఉన్నాయని సర్పంచ్ మురళి గౌడ్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.దీనిపై మంత్రి స్పందిస్తూ రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించి న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొల్ల స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు రాఘవరెడ్డి, నాయకులు బొమ్మిడాల శంకర్, వార్డు సభ్యులు తలారి హనుమంతు,పెద్దపులి సతీష్,కరుణాకర్ రెడ్డి, గుల్లయ్య గారి రవీందర్, మచ్చారి కన్నయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చండి గ్రామంలో క్రీడా సంబరాలు ప్రారంభించిన సర్పంచ్ ప్రవీణ్ గౌడ్

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 22:**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని చండి గ్రామంలో నిర్వహించ తలపెట్టిన టోర్నమెంట్ క్రీడోత్సవాలను స్థానిక సర్పంచ్ గైని బైటి ప్రవీణ్ గౌడ్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా ముందుగా క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ గౌడ్ మాట్లాడు తూ, యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా మంచి ప్రతిభ కనబరిచి గ్రామానికి, ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడా భావనతో ముందుకు సాగితే యువత సరైన దారిలో నడుస్తుందని ఆయన అన్నారు. యువ నాయకుడు కుమ్మరి సురేష్ తన తండ్రి స్వర్గీయ కుమ్మరి కిష్టయ్య జ్ఞాపకార్థంగా, అలాగే బీఆర్ఎస్ యువత విభాగం అధ్యక్షుడు వీరేష్



తన తల్లి స్వర్గీయ కర్రె కిష్టమ్మ జ్ఞాపకార్థంగా సహకారంతో ఈ క్రీడోత్సవాలను నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్ గౌడ్‌తో పాటు ఉప సర్పంచ్ సౌజన్య నరేష్, వార్డు సభ్యులు సుబ్బు, నాయకులు నవీన్, రాములు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన ఫ్లెమింగ్ ల్యాబొ రేటరీస్

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 22:**

శివ్వంపేట మండల కేంద్రంలోని లచ్చిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని శివయ్యగూడెం తాండ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఫ్లెమింగ్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జయమురుగన్ ప్రకాష్ మాట్లాడుతూ, విద్య అనేది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుతూ మంచి లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్లెమింగ్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ ప్రతినిధులుగా శ్రీ రామ్‌కుమార్ (చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్), జవ్వాజీ మనోహర్ (హెడ్‌హెచ్‌ఆర్),జి.రాజేంద్ర (సైట్‌హెచ్‌ఆర్) పాల్గొన్నారు.




వీరితో పాటు పాఠశాల ప్రధానో పాధ్యాయులు శివాజీ,గ్రామ సర్పంచ్ ఉమాదేవి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ మాణిక్యం రెడ్డి, మాజీ సర్పంచ్ బిక్షపతి, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పథకం పేరు మార్చడం కాదు బిజెపి ప్రభుత్వం పేదల బతుకు మార్చాలి


– పథకానికి కోత పెట్టి పేదల గోస పెట్టె బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలి
– ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

**నారాయణఖేడ్ జనవరి 23 (ప్రజా జ్యోతి)**

పథకం పేరు మార్చడం కాదు బిజెపి ప్రభుత్వాన్ని పేదల బతుకు మార్చాలని, పథకానికి కోత పెట్టి పేదల గోస పెట్టె బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలి నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి ఒక పట్టణంలో తెలిపారు. కుట్రపూరితంగా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని (MGNREGA) చట్టం ఈ రద్దుచేసి జీ రామ్ జీ అని పేరుతో కొత్త చిట్టాన్ని చెచ్చి కూలీలకు చాలా అన్యాయం జరుగుతుందన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ పేరు తొలగించడం కేంద్రం నిధులు కోత పెట్టడం రాష్ట్రాలపై ప్రారంభం లాంటి చర్యలు తీసుకున్నదన్నారు. ఈ నేపథ్యంలో ఏఐసీసీ మన్రేగా బచావో సంగ్రామ్ పేరుతో దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టిందన్నారు. ఏఐసిసి ఆదేశాలు మేరకు మరియు టీపీసీసీ ఆదేశాల మేరకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వివిధ సూచనలు చేశారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భం గా అన్ని గ్రామాలలో



గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీలో MGNREGA కార్యక్రమాన్ని రద్దు చేయడానికి వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాల న్నారు. అదే పథకాన్ని పాత పద్ధతిలో కొనసాగిస్తూ పని దినాలను పెంచాలని కోరుతూ తీర్మానం చేయాల న్నారు.ఈకార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత గా చేపట్టి విజయవంతం చేయాలన తెలిపారు.క్రింద చూపిన విధంగా తీర్మానాన్ని తయారుచేసి జనవరి 26వ తేదీకి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి అట్టి తీర్మానాన్ని అందివ్వాలని కోరుతున్నాం అన్నారు. గ్రామ సభ తీర్మానం మేము, పని చేసే రాజ్యాంగ హక్కుకు మా మద్దతును పునరుద్ఘాటి స్తున్నాము. మరియు ఈ


TELANGANA PRADESH CONGRESS COMMITTEE
GANDHI BHAVAN, HYDERABAD - 500001
T. KUMAR RAO
Vice-President
19 జనవరి 2026

గ్రామ సభ ద్వారా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA)ను పునరుద్ధరిం చాలని డిమాండ్ చేస్తున్నాము. పని కోరిన వెంటనే పని పొందే ప్రజల చట్ట పరమైన హామీని, సంవత్సరంలో ఏ సమయంలోనైనా పని కోరే హక్కును, MGNREGA యొక్క దేశ వ్యాప్త స్వభావాన్ని, మరియు పనులను ఎంచుకోవడానికి మరియు ప్రణాళిక చేయ డానికి గ్రామ పంచాయతీకి ఉన్న హక్కును పునరుద్ధరించాలని మేము డిమాండ్ చేస్తు న్నాము. గ్రామ పంచాయతీ నియోజక వర్గం నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి, తెలంగాణ అని పంపాలన్నారు.

# విద్యార్థులకు క్రీడా పోటీలు..



**అల్లాదుర్గం జనవరి 22 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం మండల పరిధిలోని చిల్వర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో జనవరి 26 స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించు కొని పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటల పోటీలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ పోటీలు హోరాహోరీగా కొనసా గాయి. ఈ పోటీలు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత తెలిపారు. విద్యార్థులకు కబడ్డీ కోకో ,వాలీబాల్ ,రన్నింగ్ తదితర పోటీలను నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పీఈటి సత్యనారాయణ గౌడ్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల భయంతోనే బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని

– మాజీ మంత్రులు కేటీఆర్,హరీష్ రావులకు నోటీసులు రాజకీయ కక్ష నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్ జనవరి 23 (ప్రజా జ్యోతి )**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ మరియు డైరీని ఆవిష్కరించి అనంతరం మీడియా సమావేశం నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడు తూ మాజీ మంత్రులు కేటీఆర్ మాజీ హరీష్ రావు ల వెంట్రుక కూడా పీకలేరని, మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నాయని డైవర్షన్ పాలిటిక్స్ కొరకు. మాజీ మంత్రి కేటీఆర్ కి నోటీసులు ఇవ్వడం సరికాదు అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు కేసులు బనాయించి వారికి నోటీసులు ఇచ్చి కక్ష రాజకీయాలు చేస్తున్నారని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శునక ఆనందం పొందడానికి మాజీ మంత్రుల మీద నోటీసులు ఇస్తున్నారని తెలిపారు. ఈ నోటీసులలో పస లేదు అని వీటితోని ఏమీ కాదు అని వీటి ద్వారా మాజీ మంత్రి కేటీఆర్ ని ఏమి చేయలేరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపిటిసి ముజామిల్, మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్,పండరి,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అంబదాస్, సర్పంచులు వెంకటేశం,సిద్ధూ, గణపతి, నాయకులు నర్సింలు యాదవ్, సంజీవ్ కుమార్, శివకుమార్, సద్దాం, శ్రీధర్ రెడ్డి, అబ్బు తదితరులు పాల్గొన్నారు.